RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 13 | పేజీలు : 4 | శుక్రవారం 17 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## అమెరికా దాడులతో
# విద్యుత్ సంక్షోభం

- ప్రజలకు ఇరాన్ ప్రభుత్వం కీలక సూచన
- విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడులు జరిగాయని తొలిసారి అంగీకరించిన ఇరాన్
- అమెరికా వైమానిక దాడుల నేపథ్యంలో ప్రకటన
- తీవ్రమైన వేడి కారణంగా విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి
- హర్మూజ్ జలసంధిపై ఉద్రిక్తతల మధ్య కొనసాగుతున్న అమెరికా దాడులు

# ముస్తాబైన మంగళగిరి రైల్వే స్టేషన్

- వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- అమృత్ భారత్ పథకం కింద రూ.12.56 కోట్లతో అభివృద్ధి పనులు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి లోకేశ్
- దేశవ్యాప్తంగా రూ.5,470 కోట్ల విలువైన రైల్, రోడ్డు ప్రాజెక్టులకు శ్రీకారం
- 75 రైల్వే స్టేషన్ల ఆధునీకరణతో పాటు కొత్త రైలు మార్గాలు, రైళ్ల ప్రారంభం





## తిరుమల శ్రీవారి దర్శనానికి
# 30 గంటల నిరీక్షణ

### గోగర్భం డ్యామ్ వరకు భక్తుల బారులు
### తిరుమల గిరులకు పోటెత్తిన భక్తులు

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తిరుమల గిరులకు పోటెత్తారు. వారాంతానికి ముందే భక్తుల తాకిడి అనూహ్యంగా పెరగడంతో తిరుమల కొండ కిటకిటలాడుతోంది. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 24 నుంచి 30 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ కారణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు బయట వరకు బారులు తీరాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా, యాత్రికులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిన్న గురువారం (జూలై 16) ఒక్కరోజే 63,556 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 35,900 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.31 కోట్లుగా నమోదైంది. టీటీడీ అధికారులు 4.12 లక్షల లడ్డూలను విక్రయించగా, 2.55 లక్షల మందికి అన్నప్రసాదాన్ని అందించారు. అలాగే, 4,051 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు టీటీడీ తెలిపింది.

## గత విధ్వంసం నుంచి ఏపీని
# కేంద్రమే నిలబెట్టింది

- నరసరావుపేటలో సీఎం చంద్రబాబు
- గత పాలన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కేంద్రమే ఆదుకుందని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- నరసరావుపేటలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి రుణాల పంపిణీ
- వివిధ వర్గాల లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు అందజేత
- కేంద్ర సహకారంతో రాష్ట్రంలోని అధిక వడ్డీ అప్పుల రీషెడ్యూల్ చేశామన్న సీఎం
- 2047 నాటికి ఏపీని హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా తీర్చిదిద్దుతామని వెల్లడి



విశాఖ


గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వమే నిలబెట్టిందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం అందించిన సహకారంతోనే రాష్ట్రం తిరిగి గాడిన పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన 'క్రెడిట్ అవుట్ రీచ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్రం అందిస్తున్న చేయూత వల్లే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతోందని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రం రాష్ట్రానికి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 1,03,246 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రూ.3,216 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. అనంతరం బాలికలకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అంతిమ లక్ష్యం ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమేనని అన్నారు. ఒకప్పుడు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు బ్యాంకులే ప్రజల వద్దకు వచ్చి రుణాలు ఇవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ రుణమేళా ద్వారా వ్యవసాయ రంగానికి రూ.2,363 కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ.325 కోట్లు, గృహ, విద్య, ఇతర రంగాలకు రూ.624 కోట్లు అందించినట్లు వివరించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వ పటిమను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం
# సరికొత్త హెల్త్ స్కీమ్

- తెలంగాణలో న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ప్రారంభం
- ఉద్యోగులు, పెన్షనర్లు సహా 17.88 లక్షల మందికి లబ్ధి
- రాష్ట్రంలోని 1000కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదురహిత వైద్యం
- డిజిటల్ హెల్త్ కార్డుల ద్వారా సేవలు.. వెబ్ పోర్టల్ ఆవిష్కరణ
- ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వ వాటా.. ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిధుల నిర్వహణ

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు చిరకాలంగా నిరీక్షిస్తున్న 'న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్' (ఎన్ఈహెచ్ఎస్) శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ (జుఎజు) అధికారిక పత్రాలతో పాటు, చీజుమా వెబ్ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులను వారు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4.39 లక్షల మంది ఉద్యోగులు, 3.62 లక్షల మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 17.88 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. వీరికి 114 ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు అపోలో, యశోద, కిమ్స్, కేర్, స్టార్ వంటి 886 ప్రముఖ కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదురహిత (క్యాష్‌లెస్) వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్ఎస్) ధరలకు అనుగుణంగా 1,816 రకాల మెడికల్, సర్జికల్ ప్యాకేజీలను ఈ పథకంలో పొందుపరిచారు. పథకం నిర్వహణ కోసం ఉద్యోగులు, పెన్షనర్లు తమ ప్రాథమిక వేతనం లేదా పెన్షన్‌లో 1.5 శాతం వాటాను విరాళంగా అందజేస్తారు. అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా తన వంతుగా జమ చేస్తుంది. నిధుల నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ప్రభుత్వ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) ఏర్పాటు చేశారు. లబ్ధిదారులు చీజుమా పోర్టల్ ద్వారా తమ డిజిటల్ హెల్త్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.



# త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు..

- కీలక ప్రయోగానికి ఆర్బీఐ సిద్ధం!
- త్వరలో పాలిమర్ కరెన్సీ నోట్ల ప్రయోగానికి ఆర్బీఐ శ్రీకారం!
- మొదటగా రూ. 10, రూ. వ20 డినామినేషన్లలో పైలట్ ప్రాజెక్టు
- కాగితం నోట్ల కంటే ఎక్కువ మన్నిక, భద్రత కలిగిన పాలిమర్ నోట్లు
- ప్రస్తుత కాగితం నోట్లు యథావిధిగా చలామణి
- 2027 నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చే అవకాశం

## ఓటర్ల జాబితా సవరణ
## తెలంగాణలో 60 శాతం
# డిజిటలైజేషన్ పూర్తి

- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం
- రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్టు వెల్లడి
- గ్రామీణ ప్రాంతాల్లో 80, పట్టణాల్లో 45 శాతం పురోగతి
- సంగారెడ్డి జిల్లాలో క్షేత్రస్థాయిలో సమీక్షించిన ఎన్నికల కమిషనర్
- గడువు పొడిగింపును దృష్టిలో ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇప్పటివరకు 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పూర్తి కాగా, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం మేర పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ క్యాంపులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడారు. వారికి పార్టీలు తరఫున గుర్తింపు కార్డులు జారీ అయ్యాయా అన్న అంశంపై ఆరా తీశారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, బీఎల్ఓల సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. పొడిగించిన గడువును దృష్టిలో ఉంచుకుని సవరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని పక్షంలో, వాటిని వెంటనే సూపర్ వైజర్ల నుంచి సేకరించాలని ఆయన ఆదేశించారు.

శుక్రవారం 17 జూలై 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## ఫ్యాక్టరీల స్క్రాప్‌కు....

## “జేసీ” సొంత స్థలం కేటాయింపు

**జేసీ ప్రభాకర్ రెడ్డి చొరవతో చుక్కలూరు రోడ్డు ప్రమాదాలకు ముగింపు!**

**బండల స్క్రాప్ సమస్యకు పరిష్కారం**





**తాడిపత్రి జులై 17 సీమ వార్త: సాయంత్రం.**

తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు హైవేలో గత కొద్ది కాలంగా గ్రానైట్, నల్లబండ ఫ్యాక్టరీల యజమానులు ఉత్పత్తి అయిన బండల స్క్రాప్ ను రోడ్డుకు ఇరువైపులా ఏకపక్షంగా వేస్తున్నారు. దీనివల్ల రోడ్డు ఇరుకుగా మారడంతో పాటు రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులకు, భారీ వాహనాలకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికులు, వాహనదారులు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి స్వయంగా చుక్కలూరు రోడ్డులోని 40 అడుగుల రోడ్డు వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని తన సొంత స్థలాన్ని ఫ్యాక్టరీ యజమానులకు అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించారు. ఇకపై ఎవరూ రోడ్డుపై స్క్రాప్ వేయకుండా తన స్థలంలోనే వేయాలని సూచించారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ “ప్రజల ప్రాణాలు ముఖ్యం. ఫ్యాక్టరీల అభివృద్ధితో పాటు ప్రజా భద్రత కూడా మన బాధ్యత. రోడ్డుపై స్క్రాప్ వేయడం వల్ల జరిగే ప్రమాదాలకు ఇకపై తావు ఉండదు” అని తెలిపారు. ఈ నిర్ణయంతో చుక్కలూరు రోడ్డుపై ట్రాఫిక్ సజావుగా సాగడంతో పాటు ప్రమాదాలకు కూడా పూర్తిగా చెక్ పడనుంది. స్థానిక ప్రజలు, వాహనదారులు జేసీ ప్రభాకర్ రెడ్డి చొరవను హర్షిస్తున్నారు.

## ఖాకీల కర్తవంపై...

## పోలీస్ బాస్ విజిట్..!!



**ఉదయం కార్యాలయం డ్యూటీ... సంధ్య వేళ స్టేషన్ల తనకి.**

**విలేజ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి... భూ పరిష్కారాల్లో రెవిన్యూ తో సమన్వయం చేసుకుంటాం.**

**గోరంట్ల ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారిస్తాం...సి ఐ శేఖర్ చొరవతో కొంత సమస్య తీరింది.**

**గోరంట్ల ప్రాంతంలో పులి సంచారం పై... సీమ వార్త సాయంత్రం ఎస్పీ దృష్టికి ..**

**పులి వేటకై...అటవీ శాఖ అధికారులు కోరితే డ్రోన్లు సమకూరుస్తాం.**

# భూములు బీడు భూములుగా వద్దు..!!

**....వేపమావ్ పేటలో పిఎండిఎస్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన కలెక్టర్**

**....రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి**

**.... తలపుల లో....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**







**తలుపుల, జూలై 17 సీమ వార్త సాయంత్రం.**

తలుపుల మండల పరిధిలోని వేపమావ్ పేట గ్రామంలో పిఎండిఎస్ పద్ధతిలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్థానిక మహిళా రైతు నాగిరెడ్డి సంధ్యారాణి (భర్త ఎన్. రామకృష్ణారెడ్డి) తనకున్న 1.60 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను ,ఈ వినూత్న పద్ధతిలో సాగు చేస్తున్న పంట పొలాలను ఆయన తిలకించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ (ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతి ద్వారా సాగు చేయడం వల్ల కలిగే లాభాలను, ఆ విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య కలెక్టర్ కి క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ‘ఎల్ నినో’ ప్రభావం కారణంగా వర్షభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులెవరూ భూములను వృథాగా ఎండబెట్టకుండా ఈ పిఎండిఎస్ పద్ధతిలో పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. తక్కువ నీటితో, ప్రకృతి సిద్ధంగా ఎక్కువ లాభాలు అర్జించే ఈ విధానం వైపు రైతులందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. రైతుల్లో నూతనోత్తేజం నింపుతూ, క్షేత్రస్థాయిలో వ్యవసాయ పనులను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ చూపారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనుల పరిశీలనలో భాగంగా, కలెక్టర్ గారు స్వయంగా పొలంలోకి దిగి రైతులతో ముచ్చటించారు. అనంతరం ఆయన స్వయంగా వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలను విత్తారు.కలెక్టర్ గారి సరళతను, వ్యవసాయ పనుల పట్ల ఆయన చూపిన ఆసక్తిని చూసి స్థానిక రైతులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సాగులో మంచి దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా అధికారులకు, రైతులకు దిశా నిర్దేశం చేశారు.అదే విధంగా తలుపుల మండ కేంద్రంలో విత్తన వేరుశనగ పంపిణీ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారు జిల్లాలోని రైతులందరికీ నాణ్యతల రాజీ లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ కలావతి ,డిఎఒ కృష్ణయ్య, తలుపుల తహసీల్దార్ మురళీ కృష్ణ , ఎంపీడీవో,మండల వ్యవసాయ అధికారి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఇతర మండల అధికారులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు



# 1 నెల 4 సందర్శనల్లో...

# కలెక్టర్ కర్తవ్యం బేష్..!!

**.....సమస్యలను వేగంగా పరిష్కరించాలి..!!**

**.....కూడేరు మండలం ఉదిరిపికొండ లో ఒక నెల ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం.**

**.....పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**

**అనంతపురం, జులై 17 సీమ వార్త సాయంత్రం.**

కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో శుక్రవారం ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదిరిపికొండ పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 187 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి స్వీకరించిన ఆర్జీలను నిర్దేశిత గడువులోపు వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు - మిగతా3లో





సీమ వార్త సాయంకాలం
శుక్రవారం
17 జూలై 2026

## 1 నెల 4 సందర్శనల్లో... కలెక్టర్ కర్తవ్యం బేష్..!!

-మొదటిపేజీ తరువాయి

సందర్శనలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వరుసగా నాలుగు వారాల పాటు ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు. ఇక్కడ ప్రజల నుంచి అర్జీలను ప్రజల నుంచి తీసుకోవడం జరిగిందని, వాటిలో పరిష్కరించగలిగినవి పరిష్కరించాలన్నారు. పెన్షన్, ఉపాధి, హౌసింగ్, విద్యుత్, తదితర శాఖలకు చెందిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేనివి ఎందుకు పరిష్కరించలేము అనేది తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గురువారం తహసిల్దార్లు వారి మండలంలో ఒక గ్రామాన్ని విజిట్ చేయడానికి పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెలకు నాలుగు వారాలు పాటు ప్రతివారం ఒకే గ్రామానికి వెళ్లడం జరుగుతుందని, ఉదిరిపికొండ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఇంచార్జి ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ మోహన్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఖాకీల కర్తవంపై...పోలీస్ బాస్ విజిట్..!!



**గోరంట్ల జులై 17 సీమ వార్త సాయంత్రం.** జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిర్వహణ పనితీరును పరిశీలించేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిరోజు ఉదయం పూట తన కార్యాలయ విధి నిర్వహణ, ప్రతిరోజు సాయంత్రం పలు పోలీస్ స్టేషన్లో తనిఖీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ చేరుకుని గోరంట్ల మండలం పరిధిలోని జరిగిన పలు కేసులు వివరాలు, రోడ్డు ప్రమాదాలు, శాంతి భద్రత నియంత్రణ వంటి విషయాలపై సిఐ బోయ శేఖర్ తో చర్చించి పలు రికార్డులను పరిశీలించారు. అంతరం స్థానిక ఎస్సై మరియు ఏఎస్ఐ సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ రోజువారి విధి నిర్వహణలో కోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలపై సూచనలు ఇచ్చారు.

**పులి సంచారం పై ఎస్పీ దృష్టికి ...**

గోరంట్ల మండలంలోని పలు గ్రామాల పరిధిలో చిరుత పులి సంచారంపై జిల్లా ఎస్పీ సతీష్ దృష్టికి సీమ వార్త సాయంత్రం తీసుకువెళ్లింది. గత వారం రోజులుగా అనేక గ్రామాల ప్రజలకు చిరుత పులి కనిపించినట్లుగా చెబుతూ భయభ్రాంతులకు లోనవుతున్నారని అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఎలాంటి ప్రాణా నష్టం జరగకమునుపే మీరేనా చొరవ తీసుకోవాలని సీమ వార్త సాయంత్రం దృష్టికి తెచ్చింది. ఈ సంఘటనపై ఎస్పీ స్పందిస్తూ స్థానిక సీఐ బోయ శేఖర్ ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అయితే గత వారం రోజుల క్రితం రాత్రి సమయంలో డ్యూటీ చేస్తున్న సందర్భంలో నేను ప్రయాణిస్తున్న చిరుత పులి అడ్డు వచ్చిన మాట నిజమేనని ప్రత్యక్షంగా చూశానని సి శేఖర్ ఎస్పీ కి తెలియజేశారు. అయితే అటవీ శాఖ అధికారులు కోరితే పోలీస్ శాఖ తప్పకుండా వారికి సహకరిస్తుందని అవసరమైతే డ్రోన్లు సైతం సమకూరుస్తామని జిల్లా అటవీ శాఖ అధికారి తో మాట్లాడతానని ఎస్పీ అన్నారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువైద్యశాల ఏడీ గా గురునాథరెడ్డి.





**పెనుకొండ జులై17 సీమవార్త. సాయంత్రం.** పెనుకొండ పశు వైద్యశాల నూతన ఏడిగా గురునాథరెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. దర్మవరం మండలం కనుముక్కలలో పశు వైద్యాదికారిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై పెనుకొండ కు వచ్చారు. ఈ సందర్పంగా ఆయన మాట్లాడుతూ పశురైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ పశు రోగాలపై రైతులకు సలహాలు సూచనలు ఇస్తానన్నారు. పశువులకు రోగాలు ప్రబల కుంగా ఎప్పటికప్పుడు తమ సిబ్బంది రైతులకు సలహాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పశువైద్య సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో విశ్రాంత జేడీ శుభదాస్,గంగాధర్, ప్రసాద్, పవన్, మహేష్ తదితర పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గొంగటిపల్లి ముత్యాలమ్మ అమ్మవారికి విశేషాలంకరణ పూజలు



**లేపాక్షి జులై 17 సీను వార్త : సాయంత్రం.** లేపాక్షి మండలం గొంగటిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ దేవి అమ్మవారికి ఆషాడమాసం సంద ర్భంగా శు క్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహిం చారు. అమ్మవారి మూలవిరాట్ పుష్పాలతో పాటు తమల ఆకులతో తోరణా మాల కట్టించి పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా గొంగటిపల్లి గ్రామ మహిళలు పూజల్లో పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆలయ అర్చకులు ప్రసాదాలను అందించడం జరిగింది.

# మా కష్టాలు చూసి న్యాయమైన జీతాలు ఇవ్వండి..






**ఉద్యోగ భద్రత కనీస వేతనం 35 వేలు జీతం చెల్లించాలి..**
**ఉచిత వైద్య సేవలు ప్రమాద బీమా అందించాలి.**
**ఎడిఏ ఏవో కార్యాలయాలలో ఎంపీఈవోల వినతి..**

**లేపాక్షి జూలై 17 సీనువార్త సాయంత్రం.** :గత 12 సంవత్సరాలుగా పచ్చని పంట పొలాలలో రైతన్నలకు సహాయకులుగా ప్రభుత్వానికి ఉద్యోగులుగా నిత్యం సేవలందిస్తూ ఇటు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతుల అందిస్తూ సేవ చేస్తున్న మా కష్టాలు చూసి న్యాయమైన జీతాలు ఇవ్వాలని ఎంపీఈవోల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ఎంపీఈవోల అసోసియేషన్ పిలుపుమేరకు హిందూపురం డివిజన్ లో ఉన్న హిందూపురం లేపాక్షి చిలమతూరు పరిగి గోరంట్ల ఉద్యోగులు ఏడిఏ ఏవో కార్యాలయాలలో తమ డిమాండ్లతో కూడిన వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీఈఓ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయం వ్యవసాయ రైతులకు పంటలపై సలహాలు ప్రభుత్వ పథకాలు అమల్లో కిందస్థాయి ఉద్యోగులుగా కీలక పాత్ర పోషించడమే కాకుండా నిరంతరం సేవలందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలీచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్నామని. ఇప్పటికే 12 సంవత్సరాలు విధుల్లో సేవలు అందించడం జరిగిందన్నారు. నిత్యవసర సరుకులు కుటుంబ పోషణ తమ బిడ్డలను విద్యాకర్చులతో పోలిస్తే తమ పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు. వెంటనే ప్రభుత్వం కనీసం వేతనం కింద 35000 చెల్లించాలని ప్రమాద బీమా ఉచిత వైద్యం హెచ్ ఆర్ పాలసీ తో సమాన హక్కులు సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలన్నారు. ఈనెల 20వ తారీకు నుండి పెన్ డౌన్ 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇప్పటివరకు 12, 000 జీతం ఇన్సెంటివ్ గా 3000 రూపాయలు మాత్రమే అందించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ ఏళ్లలో ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి పథకాలు గాని సౌకర్యాలు గాని అందకపోవడం బాధాకరమన్నారు. అంతేకాకుండా గత ఐదు నెలల నుండి తమకు జీతాలు అందలేదన్నారు. ఈ ఉద్యోగాలతో మా జీవనాలు ఎలా గడపాలో మా జీతాలతో ఎలా బతకాలో ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలు మంజూరు చేయాలన్నారు. అంతే కాకుండా పుష్కర కాలం నుండి ఎంపీ ఈవో లగా ఉద్యోగాలు చేస్తున్న వారిలో చాలామంది వయసు మళ్ళిన వారిగా ఉన్నామని ఇప్పటికిప్పుడు ఈ ఉద్యోగం వదులుకొని మరో ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి అన్నారు. మా ఆందోళనలు మా నిరసనలు ప్రభుత్వానికి ఎలాంటి వ్యతిరేకం కాదని తమ పరిస్థితులను తమ కష్టాలను ఉద్యోగ భద్రత ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వెంటనే న్యాయమైన జీతం సమాన హక్కులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లపు రాజేష్ బాబు, విజయ్ కుమార్ రెడ్డి, సోమశేఖర్, అనిత, చేస్మ, భాను, తేజస్విని, ప్రమీల, సుకన్య వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపత్రి గ్రామీణ యస్ఐ విజయ్ కుమార్ ను సన్మానించిన బిజెపి నేతలు

శాంతిభద్రతలపై చర్చ – ప్రజా సమస్యల పరిష్కారానికి సహకారం



**తాడిపత్రి, జులై 17 సీమ వార్త: సాయంత్రం.** తాడిపత్రి గ్రామీణ పోలీస్ స్టేషన్ లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన యస్ఐ విజయ్ కుమార్ ను శుక్రవారం భారతీయ జనతా పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా మైనార్టీ మోర్చా కార్యదర్శి జమాల్ వలి, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జూటూరు ఓబిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు దుద్దుగళ్ళ వంశీ, పట్టణ కార్యదర్శి డి. ఈశ్వర్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, రోడ్డు భద్రత తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని బిజెపి నేతలు హామీ ఇచ్చారు. కొత్త బాధ్యతలు చేపట్టిన యస్ఐ విజయ్ కుమార్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తక్షణం పరిష్కరిస్తానని తెలిపారు. బిజెపి నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైకాపా సంయుక్త కార్యదర్శిగా ఫణీంద్ర యాదవ్



**మడకశిర జులై 17 సీమ వార్త సాయంత్రం** వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా ఫణీంద్ర యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా ఫణీంద్రయాదవ్ మాట్లాడుతూ మా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాజీ మంత్రి పెదిరెడ్డి రామచంద్రా రెడ్డికి, మా మార్గదర్శి, రీజనల్ కో–ఆర్డినేటర్ మిథున్ రెడ్డి కి,జిల్లా అధ్యక్షులు శ్రీ ఉషశ్రీ చరణ్ కి , సమన్వయకర్త ఈరలక్కప్ప కి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మమ్మల్ని ముందుండి నడిపిస్తూ , మా మార్గదర్శిగా మాతోడుంటూ, ముఖ్యంగా ఈ పదవులు రావడానికి పలుమార్లు పార్టీ పెద్దలతో చర్చించి, విన్నవించి, పదవులు వచ్చే వరకు విశ్రమించకుండా, మా వెన్ను తట్టి ప్రోత్సహించే వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మా రవిశేఖర్ రెడ్డికి , నాగేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ బాధ్యతను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవీనికి పూర్తిస్థాయిలో పనిచేసే రెట్టింపు ఉత్సాహంతో జగనన్నను మళ్ళీ సీఎం గా చూడడం కోసం, పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు .

## శ్రీ దుర్గాదేవి అమ్మవారికి విశేష పూజలు



**లేపాక్షి జూలై 17 సీమ వార్త సాయంత్రం.** లేపాక్షి లోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్ వివిధ రకాల పుష్పాలతో అలంకరణ ప్రారంభించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఆషాడమాసం సందర్భంగా అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి మహిళా భక్తులు తరలివచ్చి దర్శించుకోవడం జరిగింది. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పేదరికాన్ని జయించి.. 'షైనింగ్ స్టార్' గా మెరిసిన కేజీబీవీ విద్యార్థిని మానవి



**మడకశిర జూలై 17 సీమ వార్త సాయంత్రం.** ఆర్థిక ఇబ్బందులు, పేదరికం ఆమె చదువుకు అడ్డుకాలే లేకపోయాయి. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుని, పదో తరగతి ఫలితాల్లో సంచలన విజయం సాధించడమే కాకుండా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికై అందరిచేత 'శభాష్' అనిపించుకుంటోంది నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండలం కేజీబీవీ పాఠశాల విద్యార్థిని మానవి. అత్యంత సాధారణ పేద కుటుంబానికి చెందిన మానవి, ఇటీవలే విడుదలైన పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గానూ 543 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ అద్భుత ప్రతిభకు గుర్తింపుగా ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక 'షైనింగ్ స్టార్' అవార్డుకు మానవి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మున్వర్ జాన్ అధికారికంగా తెలిపారు. త్వరలోనే విజయవాడలో జరిగే అధికారిక కార్యక్రమంలో మానవి ఈ అవార్డును అందుకోబోతున్నారు. ?ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మున్వర్ జాన్ మాట్లాడుతూ.. "ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, మానవి చూపిన పట్టుదల, క్రమశిక్షణ ఈ రోజు ఆమెను రాష్ట్రస్థాయిలో నిలబెట్టాయి. కేజీబీవీ పాఠశాలల్లో పేద విద్యార్థినులకు అందుతున్న నాణ్యమైన విద్యా విధానానికి ఈ విజయమే నిదర్శనం" అని కొనియాడారు. భవిష్యత్తులో మానవి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయ బృందం, స్థానికులు ఆకాంక్షించారు.

## పాలసముద్రం సచివాలయం సందర్శించిన ఎంపీడీవో.



**గోరంట్ల జులై 17 సీమ వార్త సాయంత్రం.** మండలంలోని పాలసముద్రం పంచాయతీ కేంద్రంలోని సచివాలయాన్ని మండల ఎంపీడీవో కమల భాయ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ల సమగ్ర సర్వే తో పై సచివాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న సర్వేను పూర్తి చేయాలని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని సర్వే నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని ఇబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

శుక్రవారం
17 జూలై 2026

## వసతి గృహ విద్యార్థులకు వసతులు బాగుండాలి.

గోరంట్లలో ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన... జిల్లా పంచాయతీ అధికారి సమత.





**గోరంట్ల జులై 17 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని ఎస్సీ హాస్టల్ ను జిల్లా పంచాయతీ అధికారి సమత ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు మండల ఎంపీడీవో కమల భాయ్ ఆమె వెంట ఉన్నారు. ఈ నేపథ్యంలో డిపిఓ సమత హాస్టల్ కు చేరుకొని పరిసర ప్రాంతాల పరిశుభ్రత, నీటి వసతి, విద్యార్థులకు అందించే ఆహారం వాటి నాణ్యత, వసతి గృహాల్లోని రూముల పరిశుభ్రత వంటి విషయాలను అక్కడ పని చేస్తున్న సిబ్బంది మరియు విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని ఆహారంలో గాని మౌలిక సదుపాయాల్లో గాని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె వారి హెచ్చరించారు. ఇన్చార్జ్ వార్డెన్ గా విధులు నిర్వహించే విజయకుమార్ లేకపోవడంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో పలు విషయాలపై ఆరా తీశారు. హాస్టల్లో దాదాపు 20 మంది విద్యార్థులు ఉన్నారని కొందరు వారి ఊర్లకు వెళ్లారని ప్రస్తుతం హాస్టల్లో ఇద్దరు పిల్లలు మాత్రమే ఉన్నారని డిపిఓ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన తహసిల్దార్






**లేపాక్షి జులై 17 సీమ వార్త : సాయంత్రం.** లేపాక్షి మండల కేంద్రంలోని జవహర్ విద్యాలయం క్రీడా ప్రాంగణంలో శుక్రవారం విద్యార్థు లకు కబడ్డి, టిటి, బ్యాట్మెంటన్, కోకో, చెస్ ,యోగ పోటీలను నిర్వ హించగా తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో కడప కర్నూల్, చిత్తూర్, నెల్లూరు, ఒంగోలు, మార్కాపురం, పుదుచ్చేరి, కరైకల్ తదితర జిల్లాల నుంచి 290 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. ముఖ్యఅతిథి తహసిల్దార్ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు. క్రీడల్లో పాల్గొంటే శారీరక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతులుగా దృఢంగా ఎదుగుతారని సూచించారు. రాష్ట్ర జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని ఉద్యోగ అవకాశా లలో ప్రభుత్వ ఉద్యోగాల సైతం 100 అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బాలుర, బాలికలు పోటీలు నిర్వహించగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల పిఈటి లు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని ఘనంగా సన్మానించిన వైకాపా నాయకులు



**మడకశిర జూలై 17 సీమ వార్త సాయంత్రం** మాజీ మంత్రి, వైకాపా సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్ ని వారి నివాసంలో శుక్రవారం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గ్రేటర్ రాయలసీమ జలాశయాల టాస్క్ ఫోర్స్ కమిటీ సత్యసాయి జిల్లా కో ఆర్డినేటర్ బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్ కె ఆర్ డెవలపర్స్ అధినేత హాలుకూరు కాంతరాజు గ వారి అనుచరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉషశ్రీకి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకంక్షలు తెలియజేయటం జరిగింది .

## పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి, ఏవో శేఖర్ నాయక్,



**తాడిమర్రి జూలై 17 (సీమ వార్త) సాయంత్రం.** అతివృష్టి, అనావృష్టి కారణం వల్ల ఏర్పడే పంటల నష్టాలను తగ్గించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వాతావరణ ఆధారిత భీమా మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాలకుఅర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ ,పత్తి, దానిమ్మ, బత్తాయి, టమోటా ,సాగు నిమిత్తం ఏప్రిల్ 1 నుంచి జూలై 31 లోపు పంట రుణం పొందిన రైతులు వాతావరణ ఆధారితభీమా పథకానికి జులై 31 లోపు ప్రీమియం చెల్లించాలని అలాగే వరి, కంది,మొక్కజొన్న ,జొన్న, ఆముదం తదితర పంటలు సాగు చేసిన రైతులుజులై 31 లోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కొరకు ప్రీమియం చెల్లించాలని అన్నారు. అర్హులైన రైతులు స్వీయ పంట ధ్రువీకరణ పత్రంతో స్థానిక మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా వక్కలిక సంఘం నాడ ప్రభు కెంపెగౌడ విగ్రహ ఆవిష్కరణ





**మడకశిర జూలై 17 సీమ వార్త సాయంత్రం.** చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం, వి.కోట మండల కేంద్రంలో బెంగళూరు నగర నిర్మాత నాడప్రభు శ్రీ కెంపేగౌడ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిచుంచనగిరి మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ నిర్మలానంద స్వామీజీ, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, మంగళనాథ స్వామీజీ పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు , పలమనేరు శాసన సభ్యులు అమరనాథ్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచితిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ , కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన శాసన సభ్యులు, వివిధ వక్కలిగ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వక్కలిగ కుల బంధువులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణతో వి.కోట ప్రాంతం భక్తి, సాంస్కృతిక శోభతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో కుంచిటి వక్కలిగా రాష్ట్ర చైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపు అడుగులు... తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు



**లేపాక్షి జులై 17 సీమ వార్త : సాయంత్రం.** హిందూపురం శాసన సభ్యులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం లో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందంగా వైసీపీ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు గురు వారం తెలుగుదేశం పార్టీలోకి సుమారు పది కుటుంబాలు చేరడం జరిగింది. ఈ సందర్భంగా బాలు, గంగరాజు, శివ, ఆది, మంజు, శివప్ప, శేషాద్రి, రూపేష్, నవీన్ కుమార్, శివకు మార్, శంకరప్ప, వెంకటేష్, ఆనంద కుమార్, అశ్వర్థన్నా రాయణ తదిత రులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాబోయే కాలంలో మరింత మంది తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. హిందూపురం నియోజకవర్గంలో నందమూరి బాల కృష్ణ అభివృద్ధి పాలనపై ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగు తోంది. ఈ కార్య క్రమంలోతెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అబి లాష్, మాజీ పార్ల మెంట్ కార్యదర్శి వీరశేఖర్, నాయనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వై.వి. వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ సదాశివారెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మమతారెడ్డి యూనిట్ ఇంచార్జ్ మహేష్, బూత్ ఇంచార్జ్ ఆనంద్, రామాంజి, సురేష్, రాజు, నరసింహ మూర్తి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన ఎం ఆర్ పి ఎస్ బోర్డును జులై20లోపు పెట్టకపోతే 21న చలో ఆనంత కలెక్టరెట్‌ను ముట్టడిస్తాం.

డి ఎచ్ పి ఎస్ డిమాండ్



**మడకశిర జూలై 17 సీమ వార్త సాయంత్రం.** అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో సర్వే నంబర్ 41/1లో కొత్త లేఔట్ ప్రకారం ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన ఎమ్మార్పీఎస్ ముక్య కార్య కర్తల భార్యలకు ఇంటి పట్టా లిచ్చినందున మరియు మండల సర్వేయర్ రత్నాకర్ జిల్లా కలెక్టర్ రాప్తాడు శాసన సభ్యులు పరిటాల సునీతమ్మ ఆదేశాలతో ఆర్డిఓ,ఎమ్మార్వో వెంటనే 41/1లో సర్వే చేసి ఇవ్వలన్నందున సర్వేయర్ రత్నాకర్ సచివాలయ సర్వేయర్ మదన్ మూడు రోజులు సర్వే చేసి కొలతలు వేయించి మార్కింగ్ ఇచ్చి ఒక బ్లాక్ లో ప్లాట్స్ కూడా వేయించి ఇచ్చారు, తధనంతరం మేము మంద కృష్ణ మాదిగ కాలనీ అని పేరు పెట్టి అక్కడ పెద్ద బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, కానీ తేదీ 04.06. 2026న ఓర్వలేని కొందరు పేరు బోర్డులు రెండు ధ్వంసం చేసి ఆ బోర్డులను మాయం చేశారని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పై పేర్కొన్న విషయమై ఆనంతజిల్లా ఎస్పీకి ఉమ్మడి అనంత జిల్లా ఎం ఆర్ పి ఎస్ ముక్య నాయకులు ఫిర్యాదు చేయడం జరిగిందని. వెంటనే రూరల్ సీఐ మందకృష్ణ కాలనీ లైఔట్ వద్దకు వచ్చి పరిశీలించి విచారణ చేపట్టడం కుడా జరిగిందని ఎమ్మార్వో ఆఫీస్ లో కురుగుంట వీఆర్వో ఆ బోర్డును ధ్వంసం చేసి మాయం చేసినట్లు తెలిసింది ఆయన్ను వెంటనే విధుల నుంచి తొలగించాలని అదేవిదంగా మూడు రోజులలో ఆ రెండు బోర్డులను యథాతథంగా ఏర్పాటు చేయాలని ఒత్తిడి చేయగా సమ్మతించిన రత్నాకర్ ఇంత వరకు బోర్డు లు ఏర్పాటు చేయలేదు మరల నిన్నటి రోజు రూరల్ తహసిల్దార్ కి నేమ్ బోర్డులు ఏర్పాటుచేయాలని వినతి పత్రంఅందజేయడం జరి గిందని 41/1 సర్వేలో ఉన్న ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలకు కొత్త లేఅవుట్ ప్రకారం మిగిలిన ప్లాట్స్ సర్వే చేసి మాకు ప్లాట్స్ అందజేయాలని మరియు ఆర్.డి .టి వారు కూడా మొదటి విడతగా వంద ఇల్లు నిర్మిచి ఇస్తామని రెండు త్రాగునీతి బోర్లు కూడా వేయించి ఇస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు లేఔట్ ప్రాసెస్ పూర్తి అయితే ఎమ్మార్వో తో లెటర్ పంపించండి మేము తప్పకుండా ఇల్లు నిర్మించి ఇస్తామని ఆర్డిటి వారు చెప్పడం జరిగిందని కావున సంబంధిత అధికారులు వెంటనే సర్వే చేసి మా ఫ్లాట్స్ మాకు అప్పగించే ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేనిచో జులై 21 వ తేదీన బీసీఆర్ దాస్ నాయకత్వంలో ప్రజా సంఘాలతో కలిసి జులై 21వ తేదీన ఆనంతపురం కలెక్టరెట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## బస్ షెల్టర్ నిర్మించి ప్రయాణీకులకు భద్రత కల్పించండి

అధికారులకు ప్రయాణికుల విజ్ఞప్తి,



**తాడిమర్రి జూలై 17 (సీమ వార్త) సాయంత్రం.** మండల కేంద్రంలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని సుదూర ప్రాంతాల నుండి తాడిమర్రి కి చేరుకుంటున్న ప్రయాణికులు ఇక్కడనుండి పులివెందుల, కడప, అనంతపురం, ధర్మవరం తదితర ప్రాంతాలకు తరచుగా బస్సుల్లో ప్రయాణం సాగిస్తున్నారు. బస్సులు రావడం ఆలస్యమైన సమయాల్లో ప్రయాణికులకు కనీసం కూర్చోవడానికి కూడా చోటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పీర్ల మఖానం ముందునడిరోడ్డుపై పడిగాపులు కాస్తున్నారు. నిత్యం అధికారుల పర్యవేక్షణలో ఉన్న మండల కేంద్రంలోనే ప్రయాణికుల పరిస్థితి ఇలా ఉంటే ఇక పల్లెల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ మరియు సులబ్ కాంప్లెక్స్ నిర్మించి ప్రయాణీకులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రిపోర్టర్ ను దూషించిన సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**ఓబులదేవరచెరువు (జూలై18)సీమవార్త: సాయంత్రం.** గాండ్లపెంట సూర్య దినపత్రిక బాలరాజును దూషించిన కదిరి రూరల్ సిఐ నాగేంద్ర పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓడి చెరువు రిపోర్టర్లు తాహసిల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు మాట్లాడుతూ... సీఐ నాగేంద్ర బాలరాజు అనే పాత్రికేయుడుని బెదిరించి దూషించడం అమానుషమన్నారు. అసభ్య పదజాలం కూడా వాడి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఓ సీఐ స్థాయి అధికారికి మంచిది కాదన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై పోలీసు శాఖ అధికారులు ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి,సీనియర్ పాత్రికేయులు రంగప్ప, చంద్రశేఖర్ రెడ్డి, భుజంగరావు,బాబా, శ్రీనివాసులు,ఫిరోజ్, ఆనంద్,శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881